# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 414 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.17.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## మరో 2,500 కోట్ల అప్పు తీసుకున్న ప్రభుత్వం.



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 16


రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.2,500 కోట్ల అప్పు తీసుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం నిర్వహించిన ఈ-వేలం ద్వారా ఆ రుణాన్ని సేకరించింది. 32 ఏళ్ల కాల పరిమితి, 7.10 శాతం వార్షిక వడ్డీతో రూ.1000 కోట్లుబీ 35 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో రూ.1000 కోటుబ్లీ 38 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో రూ.500 కోట్ల చొప్పున ఈ రుణాన్ని తీసుకున్నది. తెలంగాణతో కలిపి దేశంలోని 12 రాష్ట్రాలు రూ.26,900 కోట్ల మేర అప్పులు తీసుకున్నాయి.

## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ఏకైక అజెండాతో ఏపీ కొనసాగుతున్న సందిగ్ధత

### నేడు దిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం - నదీ జలాలకు సంబంధించిన అంశాలపైనే చర్చ

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

తెలుగురాష్ట్రాల మధ్య నీటి విషయాలపై కేంద్ర జలశక్తిశాఖ మంత్రి నేతృత్వంలో సీఎంల భేటీ ఆసక్తి రేపుతోంది. మొత్తం పది అంశాలతో జలశక్తి శాఖ అజెండా సిద్ధం చేసింది. అందులో ఏపీ ప్రభుత్వం ఏకైక అజెండాగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అంశమే మొదటి వరుసలో ఉండగా, ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం కోరుతున్న 9 అంశాలు ఉన్నాయి. సమావేశంలో వినిపించాల్సిన వాదనలపై జలవనరులశాఖ అధికారులు, న్యాయ నిపుణులతో గత అర్ధరాత్రి వరకూ చర్చించన చంద్రబాబు, ఈ ఉదయం 11 గంటలకు మళ్లీ సమావేశంకానున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల అంశాలకు సంబంధించి కేంద్రం ఇరురాష్ట్రాల సీఎంలతో ఇవాళ సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం రెండున్నరకు దిల్లీ శ్రమశక్తి భవన్ వేదికగా కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్




పాటిల్ సారథ్యంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. 'పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును ఏకైక చర్చనీయాంశంగా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించగా, తెలంగాణ తరపున ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్త

## నేడు కేంద్ర కేబినెట్ సమావేశం

### నేడు కేంద్ర కేబినెట్ కీలక సమావేశం కానుంది




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

ఉదయం 10 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేబినెట్ మంత్రులు భేటీ కానున్నారు. రానున్న పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం చేయనున్నారు. అయితే మోదీ రిటైర్మెంట్ గురించే వరుసగా కథనాలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర కేబినెట్ సమావేశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

## 19న సీజే ప్రమాణస్వీకారం

### నేడు ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్‌కు వీడ్కోలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

హైదరాబాద్‌రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ఈ నెల 19న ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో శనివారం మధ్యాహ్నం 12.30కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. దీంతో ఆయన ఏడో సీజేగా బాధ్యతలు చేపడతారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఏకే సింగ్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గత సీజే జస్టిస్ అలోక్ అరాధే జనవరిలో బదిలీపై బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా వెళ్లిన నాటి నుంచి సీజే పోస్టు ఖాళీగానే ఉంది. సీజే నియామకానికి గత మేలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేయడంతో రెండు రోజుల క్రితం రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఇదిలాఉండగా, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయిన రాష్ట్ర హైకోర్టు ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్‌కు బుధవారం ఫుల్‌కోర్టు ఘన వీడ్కోలు పలకనుంది. బుధవారం మధ్యాహ్నం 3.45



గంటలకు ఫస్ట్‌కోర్టు హాల్‌లో జరిగే వీడ్కోలు సమావేశంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొననున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ సుజోయ్‌పాల్ 2024, మార్చి 26న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది జనవరి 21 నుంచి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీపై కోల్‌కతా హైకోర్టుకు వెళ్లనున్నారు.

## బీసీ రిజర్వేషన్ రాజ్‌భవన్‌కు ఆర్డినెన్స్. గవర్నర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

### గవర్నర్ వద్దకు ఆర్డినెన్స్!


### ముసాయిదా పంపిన రాష్ట్ర న్యాయశాఖ

### గవర్నర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

### ఆమోదం తెలిపితే 42% బీసీ రిజర్వేషన్

హైదరాబాద్, నివాస్ న్యూస్ జులై 16

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ పెంపునకు రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదాను మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మకు న్యాయశాఖ పంపింది. రిజర్వేషన్లు పెంచేలా పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285(ఏ)ను సవరిస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ సెక్షన్ ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దనే నిబంధన ఉన్నది. ఈ నేపథ్యంలో ఈ సెక్షన్‌ను సవరిస్తూ 50 శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగించాలని కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకై ఆర్డినెన్స్ ఇవ్వాలని ఇటీవల రాష్ట్ర మంత్రిమండలిలో నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లను సడలిస్తూ రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదాను.. ప్రభుత్వం గవర్నర్‌కు పంపింది. ఈ నేపథ్యంలో గవర్నర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపితేనే



స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కే అవకాశం ఉంటుంది. ఒకవేళ గవర్నర్ తిరస్కరించడమో లేక అభ్యంతరాలు వ్యక్తంచేస్తే రిజర్వేషన్ల పెంపు నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. వేరే ప్రాంతంలో ఉన్న రాష్ట్ర గవర్నర్ మంగళవారం రాత్రి రాజ్‌భవన్‌కు చేరుకుంటారని తెలిసింది. ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌పై బుధవారం అధికారులతో చర్చిస్తారని సమాచారం. ఒకవేళ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదముద్ర వేస్తే ప్రభుత్వం జీవో ఇచ్చి రిజర్వేషన్లను పెంచనున్నది. ఒకవేళ గవర్నర్ ఆర్డినెన్స్‌ను తిరస్కరిస్తే పరిస్థితి ఏమిటీ, ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందనే అంశంపై చర్చ జరుగుతున్నది.

## తెలంగాణఉపముఖ్యమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లీగల్ నోటీస్ పంపారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

హైదరాబాద్‌తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు లీగల్ నోటీసులు పంపారు. రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై భట్టి చేసిన వ్యాఖ్యల విషయంలో తన న్యాయవాది విజయకాంత్‌తో నోటీసులు పంపించారు. మూడు రోజుల్లో భట్టి బేషరతుగా క్షమాపణ చెప్పాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. లేదంటే రూ.25 కోట్ల పరువునష్టం దావా వేస్తామని.. క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు.

## త్వరలో కొత్త వారికి డీసీసీ అధ్యక్ష బాధ్యతలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

తెలంగాణ : రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు పూర్వవైభవం తేవాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుల్లో చాలా మందిని మార్చి, కొత్తవారిని నియమించడానికి కసరత్తు చేస్తోంది. అయితే ఈ సారి నామినేటెడ్ విధానంలో కాకుండా జిల్లా స్థాయి నేతల అభిప్రాయాలు సేకరించి ఎంపిక చేయనున్నారు. ఇందుకోసం ప్రతి జిల్లాకు ఒక పరిశీలకుడిని నియమించనున్నారు. ఇకపై డీసీసీల పాత్ర పార్టీలో కీలకం కానుంది.

## నేడు ఒడిస్సా బంద్

న్యూఢిల్లీ : ఒరిస్సాలో ప్రొఫెసర్ వేధింపులకు తాళలేక ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు వ్యతిరేకంగా గురువారం ఆ రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. అలాగే ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని విజ్ఞప్తి చేసింది. బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్రానికి వచ్చిన మహిళా కాంగ్రెస్ చీఫ్ అల్కా లాంబా ఒరిస్సాలో వ్యవస్థ వైఫల్యం చెందడం వల్లనే విద్యార్థిని మృతి చెందిందని విమర్శించారు. ఈ వ్యవస్థకు అధిపతి ముఖ్యమంత్రి అయినందున ముందుగా ఆయన పదవినుండి వైదొలగాలన్నారు.

రాజస్థాన్‌లో మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోతోందని అంటూ గతంలో ప్రధాని మోడీ రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసిన విషయాన్ని లాంబా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని నిర్వహించడంలో ముఖ్యమంత్రికి ఎలాంటి అనుభవం లేదని, అందుకే ఆయన ఏడాది కాలంలోనే విఫలమయ్యారని ఆమె విమర్శించారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై కలెక్టర్లకు ఈసీ కీలక ఆదేశాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభం మొదలైంది. గత సంవత్సర కాలంగా పల్లెల్లో సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులతో గ్రామాల పరిపాలనను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడెప్పుడు పంచాయా అని ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం మొదట ఎంపీటీసీ ఎన్నికల నిర్వహించాలని భావిస్తుంది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాత సర్పంచ్ ఎన్నికల నిర్వాహణ ఉండటంతో అధికారులు ఆ విధంగా ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్ల కు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నమోదైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను మరోసారి




పరిశీలించాలని ఈ సందర్భంగా ఈసీ సూచించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, పంచాయతీలతో పాటు వార్డుల సంఖ్య ఆధారంగా..పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ ఆదేశాలతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ మరియు నరేంద్రుల రిషి సహకారంతో గ్యాస్ స్టవ్ మరియు సిలిండర్ వితరణ.**







**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీస్ ద్వారా గదా 15, 16 సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి కూర శ్రీధర్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్.. అభినందించారు. శ్రీధర్ ఇలాగే ముందు ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని మా యొక్క కోరిక.దీనిలో భాగంగా బుధవారం పెనుగడప ప్రైమరీ స్కూల్ స్కూలుకు నందు స్టవ్ ఇచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నరేంద్రుల రిషి గారు కూడా సిలిండర్ ఇచ్చినందుకు వారికి కూడా ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు. అలాగే స్కూల్ హై స్కూల్ కూడా స్టవ్వు ఇస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. పిల్లలందరు బాగా చదువుకొని లాయర్లు,కలెక్టర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యి ఉన్నత స్థాయికి వెళ్లాలని మన గ్రామానికి ఊరికి దేశానికి అందరికీ మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పెనగడప ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కావలసిన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ లగడపాటి రమేష్,,కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షులు కూర శ్రీధర్, నరేంద్రుల రిషి, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మరియు ప్రైమరీ స్కూలు హై స్కూలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నతమైన స్థాయిలో విద్యార్థులను క్రికెటర్ లుగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలను

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రికెట్ అసోసియేషన్ రెండవ సమావేశంలో పలు తీర్మానాలు**





**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ రెండవ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ క్రికెటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుడగం మహేష్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించుకోవడంతో పాటుగా క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి మరియు మన అకాడమీలోని విద్యార్థులందరికీ భవిష్యత్తులో క్రికెట్లో అత్యున్నతమైన స్థాయిలో తీర్చి దిద్దేందుకు కావలసిన ప్రణాళికలను చర్చించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అసోసియేషన్ అభివృద్ధి గురించి మరియు పిల్లల కోసం జాతీయస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఇటీవల భద్రాద్రి క్రికెట్ అసోసియేషన్ కి వైస్ ప్రెసిడెంట్ ఉంటూ ఎంతో చక్కని బాధ్యతలు నిర్వహించి వారి వృత్తిరీత్యా మరియు వ్యక్తిగత కారణాలవల్ల సమయం ఎక్కువ కేటాయించడం లేదని బి కె డి సి ఏ కి వారు వైస్ ప్రెసిడెంట్ బాధ్యతనుండి తప్పుకోవడం జరిగింది ఇది కూడా చర్చకు రావడంతో మన అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.మహేష్ మరియు సభ్యులందరూ సునీల్ వర్మ ను వైస్ ప్రెసిడెంట్ గా అందరి ఆమోదం మేరకు ఎన్నుకోవడం జరిగిందని.. తెలియజేస్తూ భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలన్నిటికీ సునీల్ వర్మ గారు తన వంతు బాధ్యతగా అన్ని కార్యక్రమాలలో పాల్గొనీ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అందరికీ మనస్ఫూర్తిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు బి కే డి సి ఎ సభ్యులు పాల్గొన్నారు.

# జలశక్తి భేటీ టీజీ అజెండాలో 13 అంశాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూలై 16 జలశక్తి భేటీలో తెలంగాణ ప్రభుత్వం అజెండాలో 13 అంశాలు ప్రతిపాదించింది. శ్రీశైలం జలాలు వేరే బేసిన్కు తరలించొద్దు సమ్మక్కసాగర్ సహా పలు ప్రాజెక్టుకులకు అనుమతులు ఇవ్వాలి కృష్ణా ట్రిబ్యూనల్లో టి జి వాదనలకు ఏపీ.ని ఒప్పించాలి ఉమ్మడిరాష్ట్రంలో మొదలైన ప్రాజెక్టులకు ఏపీ సహకరించాలి తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి పోలవరం తరహాలోనే ఇచ్చంపల్లికి కేంద్రం నిధులు ఇవ్వాలి. తదితర అంశాలు అజెండాలో ఉన్నాయి.

# నిబంధనల ప్రకారంగా వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలి : టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు



**నివాస్ న్యూస్ పాల్వంచ**

టి ఎస్ టి టి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి కు వర్క్ అడ్జస్ట్మెంట్ నిబంధనల ప్రకారంగా పాఠశాలలో పిల్లల నమోదు జులై 5 నుండి కాకుండా జులై 15 నుండి విద్యార్థుల సంఖ్య ను పరిగణలోకి తీసుకొని సర్ ప్లేస్ లేదా అడ్జస్ట్మెంట్ చేయాలని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ జిల్లా అయినందున ఆర్డర్లో జిల్లా అధికారులకు ఇచ్చిన విచక్షణ అధికారాన్ని అనుసరించి పాఠశాల స్థితిగతుల్ని పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయులను అదే పాఠశాలలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, కొన్ని మండలాల్లో గత విద్యా సంవత్సరం యు డైస్ లో పిల్లల నమోదును తీసుకొని కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను సర్ ప్లస్ చేశారని, ఇప్పుడున్న ఎఫ్ ఆర్ ఎస్ లో, యు డైస్ ప్రెస్ లో, అడ్మిషన్ రికార్డులో పిల్లల సంఖ్యను జులై 5 వరకే కాకుండా జూలై 15 వరకు సంఖ్యను పరిగణలోకి తీసుకొని వరకు అడ్జస్ట్మెంట్ చేయాలని భద్రాద్రి జిల్లా డిఇఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. డిఇఓ సానుకూలంగా స్పందిస్తూ అటువంటి పొరపాట్లు ఏమైనా జరిగి ఉంటే తక్షణమే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్,జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్,చంద్రుగొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి రామకృష్ణ,రవి,రమణ, బాధిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై యూఎస్పిసి దశలవారి పోరాటాల్ని విజయవంతం చేయండి : రాష్ట్ర కార్యదర్శి బి.రాజు





**నివాస్ న్యూస్ మణుగూరు**

ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై యుఎస్పిసి దశల వారి పోరాటాలని విజయవంతం చేయాలని ఈరోజు 15బి7బి25న2 మణుగూరు మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాంపియన్ లో భాగంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగా పరిష్కారం కోసం యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో జూలై 23, 24తేదీ లలో మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని,ఆగస్టు 1న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు,ఆగస్టు 23న హైదరాబాదులో మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ సాచివేత ధోరణిని వీడి సత్వారం సమస్యల పరిష్కారాల కోసం ఉపక్రమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లను సత్వరమే విడుదల చేయాలని కోరారు. పండిట్ పీర్ల అప్లికేషన్ ప్రక్రియను పూర్తయినందున మిగిలిపోయిన పండిట్, పిఈటి లకు కూడా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ మార్గదర్శకాలను సవరించాలని కోరారు. గురుకుల టైం టేబుల్ లను సత్వరమే సవరించాలన్నారు. కేజీబీవీ టీచర్ల సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పిఆర్సి నివేదికను ప్రభుత్వం సత్వరమే తెప్పించుకొని అమలు చేస్తూ పెండింగ్లో ఉన్న 5 డి ఏ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ను పునరుద్ధరించాలని కోరారు. తక్షణమే ప్రమోషన్లతో కూడిన ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ను విడుదల చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి రాము, మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు బి ఐలయ్య షేక్ మీరా హుస్సేన్, సంఘ సభ్యులు తోట విజయలక్ష్మి, స్వరూప రాణి, బాలాజీ, శ్రీనాథ్ నర్సింగారావు

# రైతులకు నానో యూరియా నానో డీఏపీ పై అవగాహన



**కురవి జూలై 16(నివాస్ న్యూస్):**

మండలంలోని సూదనపల్లి రైతు వేదికలో గ్రామ ప్రజలకు నానో యూరియా నానో డీఏపీపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు వ్యవసాయ విస్తరణ అధికారి దేవ కోరమండల్ ఇంటర్నేషనల్ మేనేజర్ వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ సిఫార్సు మేరకు యూరియాను వరి పంటలో అయితే మొదట ఐదు రోజుల్లోపు 15 కేజీలు ఒక నెల తర్వాత 35 కేజీలు ఆ తర్వాత చిరు పొట్ట దశలో 30 కేజీలు చల్లవలసి ఉండగా రైతులంతా 45 కేజీల యూరియాను తగ్గించి వాటి స్థానంలో నానో ప్లస్ యూరియాను రెండవ దఫా మూడవ దఫాలో వాడుకోవాలని సూచించారు అలాగే పత్తిలో 135 కేజీల యూరియాను నాటు వేసిన మొదటి ఐదు రోజుల్లో 25% యూరియాను తర్వాత 75% యూరియాను 20 నుంచి 25 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా వాడుకోవాలి. మొదటి దశలో గుళికలు యూరియాని వాడుకొని తర్వాత దశలో నానో ప్లస్ యూరియాతో ప్రత్యామ్నాయంగా వాడుకున్నట్లయితే నేల సారావతం దెబ్బతినకుండా రైతులకి తక్కువ ఖర్చుతో దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు ధన్సింగ్ గాండ్ల సతీష్, గాండ్ల వెంకన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలోట్రైబల్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులపై వినతిపత్రం అందజేయడం జరిగింది...

**హైదరాబాద్ వచ్చే నెల 4,5 తేదీలలో ట్రైబల్ జర్నలిస్టకు శిక్షణ తరగతులు**





**హైదరాబాద్ జూలై 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

లహైదరాబాద్.మాజీ పార్లమెంట్ సభ్యులు,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ అజ్మీర సీతారాం నాయక్ తో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ బుధవారం హైదరాబాద్ నాంపల్లి కార్యాలయం లో మీడియా అకాడమి చైర్మన్ , ఐ ఎన్ పి ఆర్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ తో కలిసి ట్రైబల్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులపై వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించి ఆగష్టు 4,5తేదీలలో శిక్షణ తరగతుల ఏర్పాటు కు స్పందించడం గొప్ప విషయామని అన్నారు.మొదటగా ట్రైబల్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు పూర్తి అయ్యాకే మిగతా విడతలవారీగా రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు

అందరికీ అందిస్తామని వారు తెలిపారు. అనంతరం వారికి శాలువా కప్పి బొకేలతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్ నాయక్, రాంపల్లి నరసింహ, కేదారి దుర్గయ్య, వెంకటేశ్వర్లు, సాలా అనిల్ తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి

మహబూబాబాద్, జూలై.16 నివాస్ న్యూస్: బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి ,గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో



అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

కురవి జూలై 16(నివాస్ న్యూస్) కురవి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోంది. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడ జరుగుతోంది,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో



విజయ,ఎంపీడీవో వీరబాబు,కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వీరభద్రం,ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్,పిఎస్పీఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి అవీరే మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేంద్ర కుమార్,టౌన్ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం, యూత్ అధ్యక్షుడు దడిగల శరత్, ఉపాధ్యక్షులు కొర్ని అనిల్,దయ్యాల శ్రీధర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొర్ని సురేష్, మాజి ఓడిఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి,మాజి ఆలయ చైర్మన్లు రామ్ నాయక్,బండి లక్ష్మారెడ్డి,ఆలయ ధర్మకర్తలు దొంగల జనార్దన్ రెడ్డి,చిన్నం గణేష్,మాజి సర్పంచులు,ఎంపిటిసిలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ మండలం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం





ఖమ్మం రూరల్ బైపాస్ రోడ్ నుంచి దానవాయిగూడెం రామన్నపేట వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా గుంటల మయంగా ఉన్న కారణంగా ఈరోజు బిజెపి ఖమ్మం రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్ .జిల్లా కార్యదర్శి నకిరేకంటి వీరభద్రం జిల్లా నాయకులు వల్లాల రమేష్ గజ్జల శ్రీనివాస్ కందుల శ్రీకృష్ణ ఏపూరి నాగేశ్వరరావు నండూరి కిరణ్ అంకర్ల వీరబాబు మోలుగు చందు నలమాస్ శ్రీనివాస్ లంకపల్లి సాగర్ సురేష్ హీరాలాలూ తదితరులు పాల్గొన్నారు.

# జల వివాదాలపై నిపుణులతో కమిటీ

న్యూఢిల్లీ బ్యూరో : తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి నిపుణులతో కమిటీ ఏర్పాటు కానుంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో బుధవారం జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణా, గోదావరి జలాలపై ఇప్పటికే ఉన్న వివాదాలపై సాంకేతిక, పరిపాలన నిపుణులతో కమిటీ వేసి, పరిష్కారం చేసుకోవడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారు. సోమవారం లోగా ఈ కమిటీ ఏర్పాటు కానుంది.

## మక్తల్: ప్రజలు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి: ఏ ఎస్ ఐ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో ప్రజలకు మక్తల్ ఏఎస్ఐ శంకరయ్య ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏ ఎస్ ఐ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సమాజంలో మార్పులకు అనుగుణంగా ప్రజలందరూ సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాల వాడకం వ్యక్తిగత జీవితం కుటుంబం సమాజాన్ని నాశనం చేస్తుందని, యువత దీనికి దూరంగా ఉండాలని సూచించారు


## మాకు పెట్టే భోజనం అధ్వానంగా ఉంటుంది



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 16**

కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముందు కన్నీరు పెట్టుకున్న కేజీబీవీ విద్యార్థినులు కరీంనగర్ జిల్లా కేశవపట్నంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ నేపథ్యంలో తమకు నాసిరకమైన భోజనం పెడుతున్నారని, కూర రెండోసారి వడ్డించకపోవడంతో ఉట్టి అన్నం తింటున్నామని ఎమ్మెల్యే ఎదుట కన్నీరుమున్నీరైన విద్యార్థినులు తమతో చపాతీలు, పూరీలు చేయిస్తున్నారని, గొడ్డు చాకిరి చేయిస్తున్నారని ఎమ్మెల్యేకు తమ బాధలు చెప్పుకున్న విద్యార్థినులు

## నిమిష ప్రియ ఉరిశిక్ష వాయిదా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియ విషయంలో విదేశాంగ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఆమె ఉరిశిక్ష వాయిదా పడింది. యెమెన్‌లోని స్థానిక జైలు అధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

## త్వరలో కొత్త వారికి డీసీసీ అధ్యక్ష బాధ్యతలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

తెలంగాణ : రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు పూర్వవైభవం తేవాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుల్లో చాలా మందిని మార్చి, కొత్తవారిని నియమించడానికి కసరత్తు చేస్తోంది. అయితే ఈ సారి నామినేటెడ్ విధానంలో కాకుండా జిల్లా స్థాయి నేతల అభిప్రాయాలు సేకరించి ఎంపిక చేయనున్నారు. ఇందుకోసం ప్రతి జిల్లాకు ఒక పరిశీలకుడిని నియమించనున్నారు. ఇకపై డీసీసీల పాత్ర పార్టీలో కీలకం కానుంది.

## మరణంలోనూ వీడని బంధం

గోపవరం (వైఎస్ఆర్ కడప) : వైఎస్ఆర్ కడప జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. తండ్రి అంత్యక్రియలకు వచ్చి గుండెపోటుతో కుమారుడు మృతి చెందిన సంఘటన గోపవరం మండలం కాల్వపల్లె గ్రామంలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వపల్లెకు చెందిన మున్నెల్లి సుబ్బరాయుడు (70) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పెద్ద కుమారుడు వెంకటసుబ్బయ్య (45) కువైట్‌లో పని చేస్తూ పదిరోజుల క్రితం నెల్లూరుకు వచ్చారు. తండ్రి మృతివార్త తెలిసిన వెంటనే ఆయన బుధవారం ఉదయం నెల్లూరు నుండి కాల్వపల్లెకు వచ్చారు. దహన సంస్కారాలకు కావలసిన సామగ్రి కోసం బద్వేల్ వెళ్లిన వెంకటసుబ్బయ్య, తిరుగు ప్రయాణంలో బద్వేల్ చెరువు కట్ట వద్ద అకస్మాత్తుగా కళ్లు దిరగడంతో బైకు ఆపేశారు. వెంట ఉన్న బంధువులు ఆయనను వెంటనే ఆటోలో ఇంటికి పంపించారు. ఆటో దిగుతుండగానే గుండెపోటుతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

## కడపలో భార్య చేతిలో భర్త హతం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 16**

ఎర్రముక్కపల్లి సమీపంలోని బాలవికాస్ వద్ద భర్తను చంపిన భార్య ప్రతి రోజు తాగి వచ్చి గొడవ పడుతున్నాడని, గత రాత్రి భార్య భర్తల మధ్య వాగ్వివాదం. భర్త సుబ్బారాయుడిని తోసివేయడంతో గోడకు తగిలి మృతి. సంఘటన స్థలం చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.


## పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మోగల్లులో అమానవీయ ఘటన



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 16**

తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకుందని ఆరోపిస్తూ భార్య, ఆమె బంధువులు ఓ మహిళను చెట్టుకు కట్టేసి చితకబాదిన వైనం. మంగళవారం రాత్రి నుంచి ఆమెను చిత్రహింసలకు గురి చేయగా.. ఈ ఘటన సామాజిక మధ్యమాల్లో వైరల్ కావడంతో అక్కడికి చేరుకున్న పాలకోడేరు పోలీసులు. చికిత్స నిమిత్తం బాధిత మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వైనం. మహిళపై దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునిఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపిన ఎస్సై రవివర్మ.

## అప్పు డబ్బులు ఇవ్వలేదని మహిళ ఆత్మహత్యాయత్నం



**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ 16**

మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బుధవారం చోటుచేసుకుంది. తన దగ్గర తీసుకున్న అప్పు డబ్బులు ఇవ్వకుండా ఆరు నెలలుగా తిప్పించుకుంటున్నాడని మనస్తాపం చెంది గుడికందుల రమేష్ ఇంటి ముందు బాధితురాలు గడ్డి మందు తాగినది. పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు ఆస్పత్రిలో చేర్చారు.

## హీరో రవితేజ ఇంట్లో విషాదం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

ప్రముఖ నటుడు రవితేజ ఇంట్లో విషాదం నెలకొంది. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ రాజు జులై 15న రాత్రి (90)కన్నుమూశారు.గత కొంత కాలంగా అనారోగ్యకారణాలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని రవితేజ ఇంట్లో తుదిశ్వాస విడిచారు.రవితేజ తండ్రి ఫార్మసిస్ట్ గా పనిచేశేవాడు. భూపతి రాజు రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు, రవితేజ,రఘు,భరత్. వీరిలో భరత్ 2017 లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రవితేజ తండ్రి మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ కిష్ణ మండలాల.బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ముడుమాల్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ తోటలో సమావేశం జరిగింది ఇట్టి సమావేశం లో మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి విజయ డంక మోగించాలని మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు 420 హామీలను ప్రజలకు వివరిస్తూ కెసిఆర్ పథకాలను మళ్ళొక్కసారి ప్రజలోకి తీసుకెళవలసిన అవసరం ఎంతైనా ఉంది మీకందరికీ ఎవసరం వచ్చినా నేను అండగా ఉంటానన్ని భరోసానిస్తూ ప్రతి ఒక్కరు కష్టపడి గులాబీ జండాను రెప రెప లదించాలని కోరడం జరిగింది కార్యక్రమం లో పాల్గొన్నవారు శ్రీమతి చిట్టెం సుచరిత రెడ్డి . పాక్స్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి .సీనియర్ నాయకులు రాజులు ఆశిరెడ్డి మాజీ మార్కెట్ చేర్మెన్ లు నర్సింహా గౌడ్ . రాజేష్ గౌడ్ మాగనూర్ కృష్ణ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి శివరాజ్ పాటిల్ ప్రధాన కార్యదర్శులు మోనేష్. సుతారి రవి.మాజీ సర్పంచ్ లు. అశోక్ గౌడ్. శివప్ప. మల్లారెడ్డి. వడ్వాట్ నర్సిములు. అమ్మపల్లి నర్సింహా. కోప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్. మాజీ ఎంపీటీసీ లు సుదర్శన్ గౌడ్. బాల్ రాజ్.పాక్స్ డైరక్టర్ లు. హనుమంతు. బాలప్ప. సో షల్ మీడియా కున్సీ బీమేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్యనాయకులు అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేసినందుకు రెండు మండలాల బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబసభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు నమస్కారములు

## నారాయణపేట జిల్లా లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డీటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రచారానికి అపూర్వ స్పందన

**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**




ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి. సింగిల్ టీచర్ వ్యవస్థను రద్దు చేయాలి 317 జీవో బాధితుల మానసిక క్షోభను ప్రభుత్వ0 పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలి.సమస్యను సమూలంగా పరిష్కరించాలి. పెండింగ్లో ఉన్న డి ఏ లను, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను, సైన్స్ ల్యాబ్స్ ను పరిపుష్టం చేయాలి. పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించరాదు. అందుకోసం డిఇఓ,ఎం ఈ ఓ, డిప్యూటీ డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ను వెంటనే అందించాలి. నూతనంగా ప్రభుత్వం ప్రకటించిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. గ్రామాల్లో నెలకొన్న చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నది.మౌలిక సదుపాయాల కొరత ఉన్నది. తరగతి గదులు, టాయిలెట్స్ కొరత,వంటి సమస్యలతో కునారిల్లుతున్నాయి వీటన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకుని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే, దానికి సమాంతరంగానే ప్రైవేట్ పాఠశాలను నియంత్రించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాన్ని బలోపేతం చేయాలి. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్సు ల్యాబ్స్ ను కూడా తప్పనిసరిగా పాఠశాల ఏర్పాటు చేయాలి, 317 జీవో బారిన పడి, మానసిక క్షోభను అనుభవిస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ సమస్యను సమూలంగా పరిష్కరించాలి. ఉపాధ్యాయుల బదిలీలను పదోన్నతులకు కూడా వెంటనే షెడ్యూల్ ప్రకటించి నిర్వహించాలని.విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ గా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీల్లో హామీ పడ్డ 15% నిధులను విద్యారంగానికి కేటాయించాలి. ఇవాళ నారాయణపేట పట్టణంలో బిమాండి కాలనీ, అశోక్ నగర్,శివాజీ నగర్,పరిమళా పూర్,గౌట్ ప్రాక్టీసింగ్ స్కూల్, గర్ల్స్ హైస్కూల్, గౌట్ ప్రైమరీ స్కూల్ లో జరిగిన డీటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రచారంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర. జిల్లా అధ్యక్షురాలు హైమావతి. డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం రాష్ట్ర కౌన్సిలర్ పరంధాములు,సీనియర్ నాయకులు వై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఫలించిన తుమ్మల భగీరథ యత్నం

### వైరా రిజర్వాయర్‌కు గోదారి జలాలు

### నిమ్మ వాగు ద్వారా నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఖమ్మంజిల్లా నివాస్ న్యూస్ జూలై 16**



కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలను తరలించాలన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. భగీరథ ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్?పీ) లెఫ్ట్ కెనాల్ ద్వారా సకాలంలో నీరు రాని పక్షంలో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించాలన్నది సంకల్పం. ఇందుకోసం సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ 100.225 కి.మీ వద్ద నిర్మించిన సర్‌ప్లస్ రెగ్యులేటర్ నుంచి మొదలైన రాజీవ్ లింక్ కెనాల్‌ను ఎన్ఎస్‌పీ 21వ మెయిన్ బ్రాంచ్ కెనాల్ (52వ కి.మీ)కు అనుసంధానం చేశారు. 52 కి.మీ క్రాస్ రెగ్యులేటర్‌ను మూసేసి.. 39 కి.మీ. క్రాస్ రెగ్యులేటర్‌ను ఎత్తేశారు. అక్కడికి సమీపంలోని ఎస్కేప్ లాకుల నుంచి ఎర్రబోడు తండా వద్ద గల నిమ్మ (వెదుళ్ల) వాగులోకి వైరా ఎమ్మెల్యే మాళోతు రాందాస్ నాయక్ మంగళవారం గోదావరి జలాలను అట్టహాసంగా విడుదల చేశారు. దీంతో ఎస్కేప్ లాకుల నుంచి 22 కి.మీ దూరంలోని వైరా రిజర్వాయర్‌కు నిమ్మవాగును అనుసంధానించారు. తద్వారా బుధవారం వైరా రిజర్వాయర్‌ను గోదావరి జలాలు ముద్దాడనున్నాయి. ఏపీలో పట్టిసీమ తరహాలో ఖమ్మం జిల్లా ఏన్కూర్ వద్ద నిర్మించిన రాజీవ్ లింక్ కెనాల్‌తో సుమారు లక్షన్నర ఎకరాల భూమికి సాగు నీరందనున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు అసంపూర్తిగా నిలవడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి తుమ్మల పట్టుబట్టి రాజీవ్ లింక్ కెనాల్ మంజూరు చేయించడంతోపాటు శంకుస్థాపన .. అటుపై శరవేగంగా పనులు పూర్తి చేశారు. ఈ లింక్ కెనాల్‌తో ఏడు వేల ఎకరాలు, వైరా, లంకా సాగర్ రిజర్వాయర్లు, ఎన్ఎస్పీ ఆయకట్టు పరిధిలోని 1.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలు అందుబాటులోకి వస్తాయి.

## రైతులకు గుడ్ న్యూస్ పీఎం ధన్ ధాన్య యోజన స్కీమ్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**




రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దేశవ్యాప్తంగా 1.70 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే పీఎం ధన్ ధాన్య యోజన స్కీమ్?కు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం (జూలై 16) సెంట్రల్ కేబినెట్ మీటింగ్ జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది మంత్రి మండలి. వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడంలో భాగంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో పాటు పలు నిర్ణయాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రి మండలి సమావేశ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన స్కీమ్?కు కేబినెట్ పచ్చజెండా ఊపిందని తెలిపారు. ఈ స్కీమ్?లో భాగంగా దేశవ్యాప్తంగా 100 వ్యవసాయ ఆధారిత జిల్లాలను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1.70 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష్యంగా లబ్ధి చేకూరనుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, పంట కోత తర్వాత నిల్వలను బలోపేతం చేయడం, నీటిపారుదల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను పెంచడమే ఈ స్కీమ్ ప్రధాన లక్ష్యమని వివరించారు అశ్వినీ వైష్ణవ్. అలాగే ఎన్టీపీసీకి రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకుని ఇటీవల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి తిరిగి వచ్చిన భారత ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లాకు కేబినెట్ అభినందనలు తెలిపింది. ఈ మేరకు శుభాంశు శుక్లాను అభినందిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మార్కెట్ విలువ రూ.500 కోట్లపైనే

## హైదరాబాద్‌లోని మోకిలలో 6,500 చదరపు గజాల స్థలం
## నగరం శివార్లలో 11 ఎకరాల సాగు భూమి
## జహీరాబాద్‌లో 2 కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతం మోకిలలో 6,500 చదరపు గజాల స్థలం! అంటే.. దాదాపు ఎకరంన్నర! హైదరాబాద్ శివార్లలో 11 ఎకరాల పొలం! హైదరాబాద్ సహా తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాలు! అపార్టుమెంట్లు! ఫైవ్‌స్టార్ లగ్జరీ విల్లాలు! సెలబ్రిటీ ప్రాజెక్టుల్లో కోట్ల రూపాయల విలువైన ఫ్లాట్లు! ఇవన్నీ కాకుండా ఓ సోలార్ పవర్ ప్రాజెక్టు కూడా! కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకంగా వ్యవహరించిన విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) సి.మురళీధర్ రావు ఆస్తుల్లో ఇవి కొన్ని మాత్రమే! ఆయన ఆస్తుల మార్కెట్ విలువ రూ.500 కోట్లను దాటిపోవచ్చని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులే అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మురళీధర్‌రావు ఈఎన్సీ జనరల్‌గా పదవీ విరమణ పొందారు. తన పదవీ కాలాన్ని పెంచుకుంటూ కేసీఆర్ సర్కారులో పదేళ్లూ ఆయన కొనసాగారు. ఈఎన్సీ జనరల్‌గా అప్పట్లో కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకంగా పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్లు కొనసాగారు. పదవీ విరమణ తర్వాత మొత్తంమీద 13 ఏళ్లపాటు ఆయన నీటి పారుదల శాఖలోనే పనిచేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారంటూ ఆరోపణలు రావడంతో మంగళవారం ఉదయం ఏసీబీ ఆయనను అదుపులోకి తీసుకుంది. జూబ్లీహిల్స్, మోకిల, కరీంనగర్, జహీరాబాద్, వరంగల్, కోదాడ సహా మొత్తం 11 ప్రాంతాల్లో మురళీధర్ రావు, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించింది. కొండాపూర్‌లో ఒక విల్లా, బంజారాహిల్స్, యూసుఫగూడ, కోకాపేట, బేగంపేటల్లో నాలుగు ఫ్లాట్లు, అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో నాలుగు ఇళ్ల స్థలాలు, హైదరాబాద్, కరీంనగర్‌ల్లో రెండు వాణిజ్య సముదాయాలుబీ కోదాడలో అపార్ట్‌మెంట్, వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్, మోకిలలో 6,500 గజాల స్థలం, హైదరాబాద్ చుట్టుపక్కల 11 ఎకరాల పొలం, జహీరాబాద్‌లో 2 కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టు (ఎన్‌రిచ్), మెర్సిడెస్ బెంజ్ సహా మూడు కార్లు ఆయనకు ఉన్నట్లు ఏసీబీ అధికారుల సోదాల్లో వెల్లడైంది. కరీంనగర్‌లో మురళీధర్‌రావు సోదరుడు డాక్టర్ రామ్మోహన్ రావు, సమీప బంధువు రవీందర్ రావు ఇళ్లలో సోదాలు జరిపారు. రవీందర్ రావు విదేశాల్లో ఉంటున్నట్లు తెలిసింది. ఆయన ఇంటికి వెళ్లిన ఏసీబీ అధికారులు.. మురళీధర్‌రావు వద్ద లభ్యమైన ఒక డాక్యుమెంట్‌కు సంబంధించి కొన్ని అనుమానాలను నివృత్తి చేసుకున్నట్లు సమాచారం. మురళీధర్‌రావు కుమారుడు అభిషేక్‌కు చెందిన హనుమకొండ న్యూ శాయంపేటలోని సహస్ర ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీలో సోదాలు చేశారు. కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని, బంగారం, బ్యాంకు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వివరాలను త్వరలో వెల్లడిస్తామని ఏసీబీ డీజీ విజయకుమార్ తెలిపారు. ఈ ఆస్తులన్నీ అక్రమార్జనతోనే మురళీధర్‌రావు కొనుగోలు చేసినట్లు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఆయన తెలిపారు. దాంతో, మంగళవారం సాయంత్రానికి ఏసీబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. త్వరలో కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేస్తామని డీజీ విజయ్ కుమార్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించిన నీటిపారుదల శాఖ అధికారులు హరిరాం, నూనె శ్రీధర్ ఇళ్లలోనూ ఏసీబీ అధికారులు ఇటీవల సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. వారి ఇళ్లల్లోనూ వందల కోట్లలోనే ఆదాయానికి మించిన ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించడం గమనార్హం.

# రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సైబర్ క్రైమ్ మోసాలపై అవగాహన సదస్సు






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సైబర్ క్రైమ్ మోసాలపై అవగాహన సదస్సు చర్లపల్లి డివిజన్ శ్రీ చక్రిపురం కాలనీలోని సంక్షేమ సంఘం కార్యాలయంలో కుషాయిగూడ ఇన్స్పెక్టర్ శ్రీ భాస్కర్ రెడ్డి ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు లోన్ యాప్స్ ఈ మధ్యన ఫోన్లకు లింక్స్ పంపిస్తూ తద్వారా డబ్బులు కొల్లగొడుతూ మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల వల్ల మోసపోయిన వారు వెంటనే 1930 నంబర్ కి ఫోన్ చేస్తే పోలీసోరు వెంటనే స్పందించి వాటిని అరికట్టడానికి అవకాశం ఉంటుంది. మరియు పిల్లలకు ఫోన్లు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించడం బెట్టింగ్ యాప్లపై పిల్లలకు జాగ్రత్త చెప్పడం వాట్సాప్ గ్రూప్ లలో కొత్తవారు లింక్స్ గాని ఏపీకే ఫైల్స్ పంపించిన వాటిని ఓపెన్ చేయకుండా బ్లాక్ చేయాలని ఈ విషయాలన్నింటిపైన పెద్దలు జాగ్రత్త వహించాలని అలాగే కాలనీలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గురించి మా పోలీసు వారికి వెంటనే తెలియజేయాలని మేము వాటిపైన తగిన చర్యలు తీసుకొని రక్షణ కల్పించగలతామని ఈ సందర్భంగా సి ఐ భాస్కర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గడ్డల పాండులి, కాలనీ పెద్దలు ఎం. లక్ష్మణ్ గౌడ్, సహదేవ్ గౌడ్ యాకయ్య భాస్కర్ రెడ్డి ఎర్రయ్య వెంకటేష్ గుప్తా వినోద్ నాయి నాగరాజు గుప్తా తన్నీరు వెంకటేష్ రవీందర్ టీవీ చారి రాజు తదితరులు...

## 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటి ఔషాపూర్ గ్రామంలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా మొక్కలు నాటారు...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటి ఔషాపూర్ గ్రామంలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటింటికి ఒక మొక్క నాటి వాటిని సంరక్షిరాలన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్, అనురాగ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు.....

# శుభ్‌ప్రదంజయప్రదం

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**



క్షేమంగా భూమికి తిరిగొచ్చిన శుభాంశు.. మరో ముగ్గురు వ్యోమగాములు సాఫీగా సాగర జలాల్లో దిగిన డ్రాగన్ వ్యోమనౌక యాక్సియం-4 రోదసియాత్ర దిగ్విజయం భారత ఆస్ట్రోనాట్‌కు అభినందనల వెల్లువ డ్రాగన్ గ్రేస్ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి బయటకు వస్తూ అభివాదం చేస్తున్న శుభాంశు శుక్లా

వాషింగ్టన్, ఢిల్లీభారత రోదసి చరిత్రలో ఒక కీలక అంకం దిగ్విజయంగా పూర్తయింది. స్వీయ మానవసహిత అంతరిక్షయాత్ర 'గగన్‌యాన్'కు మార్గం సుగమమైంది. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో 18 రోజులపాటు గడిపిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా.. చిరునవ్వులు చిందిస్తూ భూమికి చేరుకున్నారు. 41 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత పౌరుడొకరు రోదసి యాత్రను పూర్తిచేసుకొని సగర్వంగా తిరిగొస్తున్న అద్భుత ఘట్టాన్ని వీక్షించి యావద్దేశం పులకించింది. గగనయాత్రికుడికి ఘన స్వాగతం పలికింది. నింగిని చుంబించి వచ్చిన కుమారుడిని టీవీలో చూసిన శుభాంశు తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లాతోపాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు గత నెల 25న ఫ్లోరిడాలోని అంతరిక్ష కేంద్రం నుంచి నింగిలోకి బయల్దేరిన సంగతి తెలిసిందే. 28 గంటల ప్రయాణం తర్వాత.. 26న వారి వ్యోమనౌక ఐఎస్‌ఎస్‌తో అనుసంధానమైంది. అనంతరం 18 రోజుల పాటు ఈ వ్యోమగాములు రోదసిలో 60 ప్రయోగాలు నిర్వహించారు. ఇందులో భారత్‌కు సంబంధించిన 7 ప్రయోగాలను శుక్లా నిర్వహించారు. అక్కడి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, విద్యార్థులు, శాస్త్రవేత్తలతో ముచ్చటించారు. 1984లో రాకేశ్ శర్మ రోదసియాత్ర చేశాక భారత వ్యోమగామి ఒకరు అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే మొదటిసారి. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా, రోదసిలో అత్యధిక కాలం (ప్రయాణ సమయంతో కలిపి 20 రోజులు) గడిపిన భారతవాసిగా ఆయన రికార్డు సృష్టించారు.

కాలిఫోర్నియా సమీపంలో సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ గ్రేస్ స్పేస్‌క్రాఫ్ట్

యాత్ర లక్ష్యాలను పూర్తిచేసుకున్న యాక్సియం-4 వ్యోమగాములు సోమవారం సాయంత్రం స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో తిరుగుప్రయాణమయ్యారు. గంటకు 28వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న ఈ క్యాప్సూల్ రోదసిలో పలు విన్యాసాలు నిర్వహించింది. దశలవారీగా రాకెట్లను మండించడం ద్వారా వేగాన్ని తగ్గించుకొని భూవాతావరణంలోకి ప్రవేశించింది. చివర్లో పారాచూట్ల ద్వారా వేగాన్ని మరింత కట్టడి చేసుకొని భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరానికి చేరువలో పసిఫిక్ మహాసముద్రంలో దిగింది. స్థానికంగా అది రాత్రి సమయం కావడంతో శక్తిమంతమైన లైట్ల వెలుగులో సహాయ బృందాలు బోట్ల సహాయంతో వ్యోమనౌకను చేరుకున్నాయి. దాన్ని వెలికితీసి స్పేస్‌ఎక్స్‌కు చెందిన రికవరీ నౌక 'షానన్'పైకి చేర్చాయి. అనంతరం డ్రాగన్ వ్యోమనౌక తలుపును తెరిచి.. వ్యోమగాములను బయటకు తెచ్చాయి. తొలుత విట్సన్ వెలుపలికి వచ్చారు. అనంతరం శుక్లా చిరునవ్వులు చిందిస్తూ, అభివాదం చేస్తూ బయటకు వచ్చారు. 20 రోజుల పాటు రోదసిలోని భారరహిత స్థితికి అలవాటుపడ్డ వ్యోమగాములు తిరిగి భూ గురుత్వాకర్షణ శక్తికి అనుగుణంగా సర్దుబాటు చేసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. వారు నిలబడటానికి, నడవడానికి స్పేస్‌ఎక్స్ సిబ్బంది సాయపడ్డారు. వ్యోమగాములకు నౌకలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం హెలికాప్టర్‌లో తీరానికి తరలించారు. భూవాతావరణ పరిస్థితులకు అలవాటుపడటానికి వీరు ఏడు రోజులు పునరావాస శిబిరంలో గడుపుతారు.

డ్రాగన్ గ్రేస్ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి బయటకు వస్తున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా

లచరిత్రాత్మక యాత్రమోదీ

యాక్సియం-4 మిషన్‌లో పైలట్‌గా శుక్లా పాత్రను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కొనియాడారు. దేశ అంతరిక్ష పరిశోధనల్లో, అంతర్జాతీయ భాగస్వామ్యాల్లో ఒక కొత్త మైలురాయిని ఆయన స్థాపించారని చెప్పారు. చరిత్రాత్మక యాత్ర ముగించుకొని వచ్చిన శుభాంశుకు దేశ ప్రజలందరితో కలిసి స్వాగతం పలుకుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆయన తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శకత్వంతో కోట్లమంది భారతీయుల్లో స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. గగన్‌యాన్ యాత్ర దిశగా ఇదో ముఖ్య మైలురాయి అని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు రాజకీయ నేతలు శుక్లాకు అభినందనలు తెలిపారు.

ఐఎస్‌ఎస్ నుంచి శుభాంశు శుక్లా సురక్షితంగా భూమిపైకి చేరిన సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, బంధువుల హర్షాతిరేకాలు

తల్లిదండ్రుల ఉద్వేగం

శుభాంశు తిరిగిరాక సందర్భంగా లఖ్‌నవూలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో ఉత్సాహం, ఉద్వేగంతో కూడిన వాతావరణం నెలకొంది. ఆయన విద్యాభ్యాసం ఈ పాఠశాలలోనే సాగింది. అక్కడ ఏర్పాటుచేసిన భారీ తెరపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులతోకలిసి శుభాంశు కుటుంబం యాక్సియం-4 తిరుగుప్రయాణాన్ని వీక్షించింది. యాత్ర సాఫీగా ముగియడంతో అందరూ ఊరట చెందారు. ఈ క్రమంలో భావోద్వేగానికి లోనైన శుక్లా తండ్రి శంభుదయాల్ శుక్లా, తల్లి ఆశాదేవి, సోదరి శుచి మిశ్రల కళ్ల వెంట ఆనందబాష్పాలు రాలాయి. అందరూ జాతీయ జెండాలను చేతబట్టి.. భారత్‌మాతాకీ జై అంటూ నినదించారు.

# ఘనంగా జర్నలిస్టు మహమ్మద్ ఇర్షాన్ జన్మదిన వేడుకలు






**సంగారెడ్డి,జూలై 16 ,నివాస్ న్యూస్....**

సంగారెడ్డిలో జర్నలిస్టు మహమ్మద్ ఇర్షాన్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. మిత్రుల మధ్య స్నేహబంధాన్ని ప్రతిబింబించేలా, ఆహ్లాదకర వాతావరణంలో ఈ వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మిత్రులు ు చా వాన్, ఈశ్వర్, శరత్ బాబు, లక్ష్మణ్, సాయి దీపక్ ు ప్రత్యేకంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వారంతా ఇర్షాన్‌తో కలిసి కేక్ కట్ చేసి సందడి చేశారు. స్నేహితుల మధ్య సాన్నిహిత్యం, ఆనందం చిలిపి నవ్వులు మధ్య ఈ వేడుక మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. జ్ఞాపకాలుగా మిగిలిపోయేలా పలు ఫోటోలు తీసుకుని, సామాజిక మాధ్యమాల్లోను షేర్ చేశారు. ఈ సందర్భంగా ఇర్షాన్ మాట్లాడుతూ, "నన్ను ఇంతగా ఆదరించిన నా మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ప్రేమే నాకు గొప్ప బహుమతి," అని అన్నారు. ఇదే స్నేహం నిలచాలని, ప్రతి జన్మదినం ఇలా ఆనందంగా జరుపుకోవాలని అందరూ ఆకాంక్షించారు.

# జల వివాదం..13అంశాలు ప్రతిపాదించిన తెలంగాణ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

తెలుగు రాష్ట్రాల జల వివాదంపై కేంద్ర మంత్రులతో ఢిల్లీలో భేటీ జరిగింది. ఇందులో తెలంగాణ 13 అంశాలను ప్రతిపాదించింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతివ్వాలి. శ్రీశైలం నుంచి వేరే బేసినికి ఏపీ నీటి తరలింపు ఆపేయాలి. తెలంగాణ ప్రాజెక్టులకు మద్ధతులాంటి అంశాలున్నాయి.

# తెలంగాణకు గోదావరి బోర్డు.. ఏపీకి కృష్ణా బోర్డు!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నీటి వివాదాల పరిష్కారం కోసం ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్లో గోదావరి నిర్వహణబోర్డు, అమరావతిలో కృష్ణా నిర్వాహణబోర్డు జూలై 21లోపు ఏర్పాటు చేయనున్నారు. ఇది కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

# కేంద్ర ఆర్థిక మంత్రితో చంద్రబాబు భేటీ!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16**

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీ లో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రావాల్సిన నిధులపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ తదితరులు ఉన్నారు.

# పంటల బీమా వచ్చేనా?

**ఇంకా ఖరారు కాని విధివిధానాలు**
**2024 వానాకాలం నుంచే ఇస్తామన్న సీఎం**
**ఇప్పటికే రెండు పంటలకు మొండిచెయ్యి**
**గత ఏప్రిల్‌లో మంత్రి తుమ్మల సమావేశం**
**నెలలు గడుస్తున్నా అతీగతీ లేని విధివిధానాలు**
**"క్రాప్ బుకింగ్ తరువాతే నిర్ణయిస్తామంటున్న అధికారులు**



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా పంటల బీమా పథకం అమలుపై ఇప్పటివరకు మార్గదర్శకాలు రూపొందించలేదు. బీఆర్ఎస్ హయాంలో రద్దయిన పంటల బీమా పథకాన్ని 2024 వానకాలం సీజన్‌లోనే పునః ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినా.. గత రెండు సీజన్లలో పంటల బీమాపై అడుగు ముందుకు పడలేదు. రాష్ట్రంలో వానకాలం సీజన్ ప్రారంభమై ఇప్పటికే 60 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు వేశారు. ఈసారైనా పంటల బీమా పథకాన్ని అమలు చేస్తారా లేదా? అని రైతులు ఎదురు చూస్తున్నారు. పంటల బీమాకు సంబంధించి ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకంలో చేరాలా లేక సొంతంగా రాష్ట్రంలో బీమా పథకాన్ని రూపొందించాలా? అనేది ప్రభుత్వం తేల్చుకోలేకపోతోంది.

మూడు నెలలైనా ముందుకు పడని అడుగు

పంటల బీమా పథకానికి విధి విధానాలు రూపొందించాలని ఏప్రిల్ 23వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కానీ, ఇప్పటివరకు వ్యవసాయ శాఖ దానిని పట్టించుకోనే లేదు. గతంలో వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో మంత్రి సమావేశమైనప్పటికీ బ్యాంకర్లు పంటల బీమాపై ఆసక్తి చూపలేదు. దీంతో ప్రధాని ఫసల్ బీమా పథకంలోనే చేరాలని సూత్రప్రాయంగా నిర్ణయించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని గతంలో అమలు చేశారు. 2018-19 సీజన్ తరువాత ఈ పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసింది.

11 క్లస్టర్లుగా రాష్ట్రం

రాష్ట్రంలో పంటల బీమాను పునరుద్ధరించాలంటే ఫసల్ బీమా ఒక్కటే సరైనదిగా రాష్ట్ర ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చింది. రాష్ట్రాన్ని 11 క్లస్టర్లుగా విభజించి బీమా అమలు చేయాలని నిర్ణయించారు. వానకాలం సీజన్‌లో సుమారు 132 లక్షల ఎకరాల్లో పంటలు, యాసంగిలో 78 లక్షల ఎకరాల్లో వేస్తారని లెక్క కట్టారు. ఈ నేపథ్యంలో ఫసల్ బీమా పథకం మార్గదర్శకాల ప్రకారంగా వానకాలానికి మొత్తం ప్రీమియంలో రైతు వాటా కింద 2 శాతం, యాసంగిలో 1.5 శాతం.. వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం ప్రీమియం రైతు వాటాగా తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన ప్రీమియంలో రాష్ట్రం, కేంద్రం 50:50 చొప్పన భరిస్తాయి. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో ఈసారి వరి సాగు మందగించింది. కాగా, పంటలు వేసిన తరువాత క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ చేపడతారు. అంటే ఏ పంటను ఏ రైతు ఎంత విస్తీర్ణంలో సాగు చేశారనే లెక్కలను రూపొందిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాతే పంటల బీమా పథకం అమలు ప్రక్రియ ప్రారంభమవుతుందని వ్యవసాయశాఖలోని ఒక కీలక అధికారి తెలిపారు.

# మలక్‌పేట్ కాల్పుల కేసులో 9 మంది నిందితుల గుర్తింపునలుగురు పోలీసుల అదుపులో

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

హైదరాబాద్ లక్‌పేట్‌లో ఇటీవల చోటు చేసుకున్న కాల్పుల కేసులో పోలీసుల దర్యాప్తు గణనీయంగా పురోగమిస్తోంది. సీపీఐ నేత చందురాథోడ్‌పై జరిగిన కాల్పుల కేసును పోలీసులు కీలక మలుపు తిప్పారు. ఇప్పటివరకు మొత్తం 9 మంది నిందితులను గుర్తించినట్టు తెలిపారు. చందురాథోడ్ హత్యకు కొంతకాలంగా కొనసాగుతున్న వ్యక్తిగత విభేదాలే ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా రాజేష్ అనే వ్యక్తి చందురాథోడ్ మధ్య భూముల గట్లపై వివాదాలు సాగుతున్నట్టు ఆధారాలు లభించాయి. ఈ భూమి వివాదాలు కంట్లూర్ పరిధిలో చోటుచేసుకున్నాయని తెలుస్తోంది. అంతేకాకుండా, వివాహేతర సంబంధం కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు. వ్యక్తిగత పరంగా ఏర్పడిన కలహాలే ఈ హత్యకు దారితీశాయని అంచనా వేస్తున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో చందురాథోడ్‌ను నలుగురు నేరుగా హత్య చేసినట్టు నిర్ధారణ అయింది. వారితో పాటు మరో ఐదుగురు హత్యకు సహకరించినట్టు తేలింది. ఘటన అనంతరం నిందితులంతా చౌటుప్పల్ వైపు పారిపోయినట్టు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. ప్రస్తుతం హత్యకు




సహకరించిన నలుగురు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఐదుగురి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 10 పోలీస్ బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ కేసులో సాంకేతిక ఆధారాలు, మొబైల్ ఫోన్ టవర్ లొకేషన్లు, సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితుల పట్ల స్పష్టతకు పోలీసులు చేరుకుంటున్నారు. రాజకీయ కోణం ఉందా..? అన్న అనుమానాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. పరిస్థితి మళ్ళీ అలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు స్థానికంగా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నరు..!!

# బీసీ కోటా రాకుంటే కొట్లాటే! కాంగ్రెస్ సర్కారుకు బీసీ నేతల హెచ్చరిక

**మోసం చేస్తే కాంగ్రెస్‌కు మరణశాసనం ఖాయం**
**దేశంలో బీసీలకు ద్రోహం చేసిందే హస్తం పార్టీ**
**42 శాతం కోటాకు చట్టబద్ధత కల్పించాల్సిందే**
**లేదంటే కాంగ్రెస్ సర్కార్‌కు బీసీలే బుద్ధిచెప్తరు**
**అబద్ధాలతో మభ్యపెడితే తిరుగుబాటు తప్పదు**
**శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ ఆగ్రహం**
**ఇందిరాపార్క్ వద్ద బీసీపీఎఫ్ మహాధర్నా సక్సెస్**
**రాష్ట్రం నలుమూలలనుంచీ తరలివచ్చిన బీసీలు**
**హాజరైన మేధావులు, ప్రజాసంఘాల నాయకులు**



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

హైదరాబాద్ జూలై 16 బీసీలను నిలువునా దగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుతంత్రాలపై బీసీ నేతలు కన్నెర్రజేశారు. బిల్లులు, చట్టాలు, ఆర్డినెన్స్ అంటూ బీసీ కోటాపై దోబూచులాడుతున్న రేవంత్ సర్కార్ తీరును తూర్పారబట్టారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయకుంటే ఎట్టిపరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగడుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ ముఖ్యనేతలు, మేధావులు, బీసీ నేతలు, ప్రజాసంఘాల, కుల సంఘాల నా యకులు పాల్గొని బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకునే దాకా కొట్లాడుతామని తేల్చిచెప్పారు. మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది బీసీ బిడ్డలు తరలివచ్చి రేవంత్ సర్కారుపై సమరశంఖం పూరించారు. 'జై బీసీ..జైజై బీసీ 'సాధిద్దాం..సాధిద్దాం.. బీసీ కోటా సాధిద్దాం' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచీ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఏకరువు పెడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లిప్త, నిర్లక్ష్య ధోరణిని ఎత్తిచూపారు. హస్తం పార్టీ ఇచ్చిన మాట నిలుపుకోకుంటే భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అటు కేంద్రంలో బీజేపీని సైతం వదిలిపెట్టబోమని, బీసీ బిల్లుల చట్టబద్ధత కోసం ఎంతవరకైనా ముందుకుపోతామని తేల్చిచెప్పారు. అవసరమైతే త్వరలో ఢిల్లీలోనూ ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు.

2023 ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోసం బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చింది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను ఇప్పింది. బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని డబ్బా కొట్టింది. మొత్తం రిజర్వేషన్లు కలిపి 50 శాతం దాటరాదని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా బీసీలను మభ్యపెట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదింపజేసి రాష్ట్రపతికి పంపించి చేతులు దులుపుకొన్నది. ఆ తర్వాత అనేక సార్లు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినా ఒక్కసారి కూడా ప్రధాని మోదీని, రాష్ట్రపతిని బీసీల రిజర్వేషన్లపై అడిగింది లేదు.

ప్రతిపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి కొట్లాడింది లేదు. అటు పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం బీసీ రిజర్వేషన్లపై ఏనాడూ రాజ్యసభలో మాట్లాడింది లేదు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు హైకోర్టు గడువు విధించడంతో కాంగ్రెస్ సర్కారు బీసీ కోటాపైఆర్డినెన్స్ అంటూ కొత్త డ్రామాకు తెరలేపింది. ఇప్పుడు ఏదో ఒకటి చేయకుంటే బీసీల నుంచి ప్రతిఘటన తప్పదని భావించి ఆ వర్గం వారిని ఏమార్చేందుకు కొత్త పల్లవి అందుకున్నది. బీసీ బిల్లులకు పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం అసాధ్యమని తెలిసి ఆర్డినెన్స్ అంటూ కొత్త పాట పాడుతున్నది. ఆర్డినెన్స్ అనేది చట్టబద్ధంగా నిలబడదని తెలిసీ ఎన్నికల గండం గట్టెక్కేందుకు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న 32 శాతం కూడా అమలు చేయకుండా మొత్తానికే రిజర్వేషన్లను అటకెక్కించే కుట్రలకు తెగబడుతున్నది.

కోటాను ఎగ్గొట్టే కుట్రలు : జస్టిస్ ఈశ్వరయ్య

ముఖ్యమంత్రి అంటే ఒక్క రెడ్లకే కాదు.. బీసీలకు, రాష్ట్ర ప్రజలందరికీ అనే విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. ఆయన బీసీలకు అందించిన కాగడాను పట్టుకొని హక్కులను సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ దిశగా యుద్ధానికి నాంది పలుకుదాం. దగా చేసింది కాంగ్రెస్సేబీసీలు భారతదేశంలో రెండో శ్రేణి పౌరులుగా జీవిస్తున్నారంటే ఇందుకు కాంగ్రెస్ పార్టీయే కారణం. 60 ఏండ్లు అధికారం వెలగబెట్టి కులగణన చేయకుండా, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుండా, సంపద సృష్టిలో భాగస్వామ్యం చేయకుండా దగా చేసింది.

సిరికొండ మధుసూదనాచారి

దామాషా ప్రకారం ఇవ్వాలి: చిరంజీవులు

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పెద్దసంఖ్యలో ధర్నాకు తరలివచ్చిన వారి చైతన్యం చూస్తుంటే తెలంగాణలో త్వరలోనే బీసీల రాజ్యం వచ్చే సమయం ఆసన్నమైనట్టు అనిపిస్తున్నది. బీసీలకు 42 శాతం కోటా సరిపోదు. జనాభా దామాషా ప్రకారం 60 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి.


# నూగూరు వెంకటాపురంలో..! ముత్యాలమ్మ గుడి పక్కనే గ్యాస్ గోదాం పేలుతుందన్న భయం..!

**గ్యాస్ లీకేజ్ దెబ్బకు! ప్రజలు విలవిల..!**
**అధికారుల నిర్లక్ష్యంతో మూడుసార్లు ప్రమాదాలు..!**
**గుడి ప్రాంగణంలో ప్రాణాలకు ముప్పు..!**
**"వెంటనే గ్యాస్ గోదాం తరలించండి" - ప్రజల డిమాండ్**







ములుగు జిల్లా ప్రత్యేక ప్రతినిధి ( నివాస్ న్యూస్ ) జూలై 16,

నూగూరు వెంకటాపురం మండలం వెంకటాపురం మండలంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో ఉన్న 'శ్రీ మైసమ్మ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గోదాం' స్థానిక ప్రజల ప్రాణాలను అక్షరాలా ప్రమాదంలోకి నెడుతోంది. కేవలం 15 మీటర్ల దూరంలో గుడి – గ్యాస్ గోదాం మధ్య అంతఃస్పోటక మౌనం అధికారుల నిర్లక్ష్యపు వికృత రూపం!

గతంలో మూడుసార్లు ప్రమాదాలు అయినా ఎందుకిలా?

విధులు విస్మరించిన అధికారుల నిర్లక్ష్యంతో గ్యాస్ గోదాంలో ఇప్పటికే మూడు సార్లు ప్రమాదాలు సంభవించినట్టు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు లేని ఈ గ్యాస్ గోదాం– మతపరమైన పవిత్ర ప్రదేశాల మధ్య ఉండటం సిగ్గుచేటు అంటూ స్థానికులు మండిపడుతున్నారు.

పశామైలారం భయాన్ని గుర్తుచేస్తున్నదీ పరిస్థితి

సంగారెడ్డి జిల్లా పశామైలారం సిగాచి బ్లాస్ట్ ఘటనలో మృతుల గాథ మరిచేముందే ఇక్కడ మరో ప్రమాదం ముంచుకొస్తుందన్న భయం. ముత్యాలమ్మ, మహాలక్ష్మి గుడుల మధ్య గ్యాస్ గోదాం ఉండటం.. భక్తుల రాకపోకలపై శాశ్వత భయం వేసింది.

దగ్గర్లో ఉన్న కుటుంబాలకు ప్రాణ భయం..!

ఈ గ్యాస్ గోదాం చుట్టూ అర కిలోమీటర్ పరిధిలో దాదాపు 2000 కుటుంబాలు నివసిస్తున్నాయి. శ్రావణ మాసం, బతుకమ్మ, బోనాలు, పెళ్లిళ్లు, కార్తీక దీపోత్సవం వంటి వేళల్లో వేలాది భక్తులు ఇక్కడకు తరలివస్తారు. ఒక చిన్న లీకేజ్ సైతం దుర్భాగ్యకరమైన విపత్తుగా మారే ప్రమాదం ఉంది.

ప్రజా ధర్మ పార్టీ చీఫ్ చుంచు కుమార్ గట్టిగా స్పందిస్తూ !

"ప్రజల ప్రాణాలతో అధికారుల లాలూచికి తావు లేదు. ఇలాంటి ప్రమాదకర గ్యాస్ గోదాం జనవాసాల్లో ఉండటం సిగ్గుచేటు. వెంటనే తరలించకపోతే, ప్రజలే చైతన్యంతో ఉద్యమిస్తారు" అని రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ హెచ్చరించారు.

ప్రజల ప్రధాన డిమాండ్లు:

1. ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలోని గ్యాస్ గోదాన్ని తక్షణమే మూసివేయాలి.
2. గోదాం కనీసం 3 కిలోమీటర్ల దూరానికి తరలించాలి.
3. అనుమతులపై విచారణ చేసి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.
4. భవిష్యత్తులో జనవాసాల్లో ఇలాంటి ప్రమాదకర సంస్థలకు అనుమతులు నిలిపివేయాలి.

బాధిత కుటుంబాల గోష..!

మహాలక్ష్మి టెంపుల్ స్ట్రీట్ పరిసరాల్లో గ్యాస్ గోదాంతో బిక్కుబిక్కుమంటున్న 34 కుటుంబాలు ప్రజా ధర్మ పార్టీ నేత చుంచు కుమార్‌కు తమ బాధను వ్యక్తం చేశారు.

వాసం సరోజినీ, వాసన్ కుమారస్వామి, సరస్వతి, పల్నాటి వెంకట్రావు, బజారు వెంకటరమణ, శ్రీకాంత్, జె.వెంకన్న, ఎస్.కుమారి, వై.ప్రసన్న, బీ.స్వామి వంటి వారు తమ పిల్లల భవిష్యత్తు గురించి భయంతో ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజల భద్రతే లక్ష్యమైతే ప్రభుత్వానికి ఇప్పుడే చర్యలు తేయాల్సిన సమయం

ఇలాంటి ప్రమాదాలను ముందుగానే అరికట్టకపోతే బాధ్యత వహించాల్సింది ప్రభుత్వం, అధికారులు. ప్రజల ప్రాణాలకు పెట్టుబడిగా చూస్తే ప్రజలు ఉద్యమంగా ఎదురు తిరుగుతారు. ఇప్పుడు స్పందించాలి మరి తరువాత రోదించకండి..! ప్రజావాణిలో కలెక్టర్ కి విన్నవించుకున్న కూడా ఫలితం లేదని ప్రజలు తమ బాధ బరువైన గుండెతో వెళ్ళబుచ్చారు.

# జలశక్తి భేటీ టీజీ అజెండాలో 13 అంశాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్

జూలై 16 జలశక్తి భేటీలో తెలంగాణ ప్రభుత్వం అజెండాలో 13 అంశాలు ప్రతిపాదించింది. శ్రీశైలం జలాలు వేరే బేసిన్కు తరలించొద్దు సమ్మక్కసాగర్ సహా పలు ప్రాజెక్టుకులకు అనుమతులు ఇవ్వాలి కృష్ణా ట్రిబ్యూనల్లో టి జి వాదనలకు ఏపీ.ని ఒప్పించాలి ఉమ్మడిరాష్ట్రంలో మొదలైన ప్రాజెక్టులకు ఏపీ సహకరించాలి తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి పోలవరం తరహాలోనే ఇచ్చంపల్లికి కేంద్రం నిధులు ఇవ్వాలి. తదితర అంశాలు అజెండాలో ఉన్నాయి.




# కాళేశ్వరం అవినీతి ఇంజనీర్ల వ్యవహారంలో సంచలనం ప్రాజెక్టులో పనిచేసిన అవినీతి ఇంజనీర్లపై ఈడీ ఫోకస్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో డెస్టినేషన్ మ్యారేజ్ లు నిర్వహించడంపై నజర్ మాజీ ENC మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులు ఈ పెట్టుబడులపై విచారణ చేయనున్న ఈడీ కాళేశ్వరం ఈ ఈ.నూనె శ్రీధర్ కొడుకు పెళ్లి థాయ్ ల్యాండ్‌లో జరిగిన నేపథ్యంలో ఆ ఖర్చులపై విచారణ చేపట్టనున్న ఈడీ మొదటిసారి కాళేశ్వరం వ్యవహారంలో ఇంజనీర్ల అవినీతితో పాటు నగదు లావాదేవీలపై విచారణ చేయనున్న ఈడీ నూనె శ్రీధర్, మురళీధర్ రావు, హరిరామ్ నాయక్ కు సంబంధించిన అవినీతి కేసు వివరాలు తమకు ఇవ్వాలని ఏసీబీని కోరనున్న ఈడీ.



# రైతుల కోసం ఏం చేశారో చర్చకు సిద్ధమా?

అమరావతి బ్యూరో : వైసిపి ప్రభుత్వ హయంలో రైతులకు జరిగిన మేళ్లపై చర్చకు సిద్ధమా అని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. విజయవాడ కానూరులోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల పక్షాన మాట్లాడుతున్నానని చెప్పుకుంటున్న వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన హయాంలో రైతులకు చెల్లించాల్సిన రూ.1674 కోట్లు ధాన్యం బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టి పదవి నుంచి దిగిపోయారని చెప్పారు. గోదావరి జిల్లాల్లో క్రాఫ్ హాలిడే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా జగన్‌కు గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రబీ, ఖరీఫ్ సీజన్‌లో రూ.12,857కోట్లు విలువచేసే ధాన్యంన ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటి వరకు రూ.12వేల కోట్లను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జగన్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదని గుగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని నాదెండ్ల మనోహర్ సూచించారు.

# ఢిల్లీలో ముగిసిన ముఖ్యమంత్రుల భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

కేంద్ర జలశక్తి శాఖ మంత్రితో తెలుగు సీఎంల భేటీ ముగిసింది. గంటన్నర పాటు సాగిన చర్చలో రేవంత్ 13 అంశాల ఎజెండా ప్రతిపాదించినట్లు సమాచారం. పాలమూరు రంగారెడ్డి, డిండి, సమక్కసాగర్, ప్రాణహిత చేవెళ్ల సహా కీలక ప్రాజెక్టులకు అనుమతివ్వాలని కోరారు. దీనిపై జులై 21 నాటికి కేంద్రం కమిటీ ఏర్పాటుచేయనుంది.

# పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం



కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 16

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో తన సొంత భూమి, బంగారం తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి రూ.11 లక్షల బకాయిలు రావాలని ప్రభుత్వానికి ఎన్ని సార్లు బిల్లులు సమర్పించినా పట్టించుకోని అధికారులు ఎన్ని సార్లు వేడుకున్నా బిల్లులు మంజూరు అవ్వకపోవడంతో, అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక మనస్తాపానికి గురైన విజయలక్ష్మి అప్పులకు వడ్డీలు పెరిగాయని అప్పు ఇచ్చిన వారు వేధించడంతో ఆవేదనలో గడ్డి మందు గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ విజయలక్ష్మి భర్త రవి చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని తెలిపిన వైద్యులు

# తెలంగాణ మహిళలు సిద్ధమా అకౌంట్ లోకి రూ 2,500ఎప్పటి నుండి ప్రారంభం అంటే




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ఎన్నికల్లో ఆరు గ్యారంటీల ద్వారా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశారు. ఆ తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రారంభించారు. అనంతరం రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా రాష్ట్రంలోని మహిళల కోసం మరో పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది.తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులనే చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు ప్రకటన చేశారు. అందులో భాగంగానే మహిళలకు ఆరు గ్యారంటీల రూపంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా 18-55 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది. ఈ మేరకు అధికారులు విధి విధానాలను రూపొందిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మహిళల ఖాతాల్లోకి రూ. 2,500 జమ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రైతులకు రైతు భరోసా నగదు జమ చేసిన ప్రభుత్వం.. మహిళలకు సైతం ఈ పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లోకి వెళితే మరింత లాభసాటిగా ఫలితాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు.

# ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 16

హైదరాబాద్లో పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీకి చిక్కారు. డీఈని బదిలీ చేసేందుకు కనకరత్నం రూ. 50వేలు డిమాండ్ చేశారు. సరిగ్గా ఆ లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఎర్రమంజిల్లోని పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. కొన్ని రోజుల క్రితమే ఆయన పదవీ విరమణ చేయగా.. ప్రభుత్వం ఆయన పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగించింది.

# వరంగల్ మహానగరాన్ని ఒకే జిల్లాగా మార్చాలి..!

## "హనుమకొండ-వరంగల్ కలిపి అభివృద్ధికి మార్గం వేయాలి..!

వరంగల్ ప్రతినిధి, జూలై 16( నివాస్ న్యూస్ )

చారిత్రక, సాంస్కృతికంగా ప్రాధాన్యమున్న వరంగల్ మహానగరాన్ని రెండు ముక్కలుగా విడగొట్టడం అభివృద్ధిని వెనక్కి నెట్టి వేసిందని, హనుమకొండ - వరంగల్ జిల్లాలను మళ్లీ ఒకే జిల్లాగా కలిపి, మహానగర అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలని మేధావులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

ప్రెస్‌క్లబ్ వేదికగా ఉద్యమకారుల ఆకాంక్షలు

తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ,

"తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వరంగల్ నగరం హైదరాబాద్ తర్వాతి అతిపెద్ద అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ప్రజలు ఆశించారు. కానీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో వరంగల్ నగరాన్ని హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా చీల్చి అభివృద్ధికి అడ్డుకట్ట వేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

చారిత్రక నగరాన్ని ముక్కలు చేసినప్పుడు ఎవరు నిలదీశారు?

2017లో జిల్లాల పునర్విభజన సమయంలోనే మేధావులు, విద్యార్థులు, ఉద్యమకారులు వరంగల్‌ను ముక్కలు చేయకూడదని నిరసనలు తెలపగా, ఆయన కాలంలో అహంకారంతో మిగిలిన ప్రతి గొంతును లెక్క చేయలేదు, అని విమర్శించారు. ఈ విభజన వెనుక స్థానిక నాయకత్వాన్ని నిర్వీర్యం చేసి, వరంగల్ రాజకీయ బలాన్ని తగ్గించే కుట్ర ఉందని ఆరోపించారు.

పరిశ్రమలు మూతబడ్డాయి - అభివృద్ధి అడ్డుకట్ట

విభజన వల్ల వరంగల్‌కు వారసత్వంగా వచ్చిన అనేక పరిశ్రమలు నాశనమయ్యాయని పేర్కొన్నారు:

అజమ్ జాహి మిల్లు భూములు విక్రయానికి వెళ్లినవని,

తోళ్ళ పరిశ్రమ మూతపడిందని,

బీడి పరిశ్రమ పాతాళంలో పడిపోయిందని,

కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ పేరుకే మిగిలిపోయిందని చర్చించారు.

"హైదరాబాద్ లాగా వరంగల్ నగరం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది" - పుల్లూరి సుధాకర్

ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ:

"సకల రంగాల్లో సమాన అభివృద్ధి జరిగితేనే సమగ్ర పురోగతి సాధ్యమవుతుంది. కానీ వరంగల్ తీరను చూస్తే, హైదరాబాద్%-%వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ కాలగర్భంలో కలిసిపోయింది. విద్యా సంస్థలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. పెట్టుబడులు లేక యువత ఉద్యోగావకాశాల కోసం వలస వెళ్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

"వరంగల్... ఖమ్మం కరీంనగర్ కన్నా వెనుకబడింది"

గత 10 సంవత్సరాల్లో:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెట్టుబడులు తక్కువగా వచ్చాయి ఉపాధి, ఆదాయ వృద్ధి క్షీణించింది ఖమ్మం, కరీంనగర్, సిద్ధిపేట పట్టణాలతో పోలిస్తే వరంగల్ వెనుకబడిన నగరంగా మారింది



"33 జిల్లాల అభివృద్ధిలో వరంగల్ 25వ స్థానానికే" సోమ రామమూర్తి

తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి మాట్లాడుతూ:

"33 జిల్లాల అభివృద్ధి సూచీలో వరంగల్ ఉమ్మడి జిల్లా 25వ స్థానానికి పడిపోయింది. అభివృద్ధిని దెబ్బతీసిన పాలకులను గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు శిక్షించారు" అని అన్నారు.

"హనుమకొండ - వరంగల్ మళ్లీ కలిపి ఒకే జిల్లా చేయాలి" - ఐక్య పిలుపు

ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ:

"హైదరాబాద్ జిల్లాలో 19 నియోజకవర్గాలు ఉన్నా, దానిని విడగొట్టలేదు. కానీ వరంగల్ కార్పొరేషన్‌ను మహానగరంగా చేసి, మళ్లీ ముక్కలు చేయడం అన్యాయం. వరంగల్ మహానగరాన్ని ఒకే జిల్లా కిందకి తీసుకొచ్చే ఉద్యమానికి ప్రొఫెషనల్స్, మేధావులు, అన్ని పార్టీలతో సమన్వయంగా పెద్ద ఉద్యమం చేద్దాం" అని పిలుపునిచ్చారు.

ప్రజలకు విజ్ఞప్తి:

1. వరంగల్ - హనుమకొండ జిల్లాలను కలిపి "వరంగల్ మహానగర జిల్లా"గా గుర్తించాలి.
2. చారిత్రక స్థలాలు, విద్యా కేంద్రాలు, పరిశ్రమలకు కావలసిన ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలి.
3. వరంగల్‌ను హైదరాబాదుకు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయాలని కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు:

ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

పుల్లూరి సుధాకర్ (ఫోరం ఫర్ బెటర్ వరంగల్)

సోమ రామమూర్తి (ఉద్యమకారుల వేదిక)

సాయిని నరేందర్ (ఒబిసి జాక్)

బొమ్మినేని బాపిరెడ్డి (రెడ్ క్రాస్)

బట్టి శ్యామ్ యాదవ్ (బీసీ సంక్షేమ సంఘం)

రిటైర్డ్ అధ్యాపకులు వీరమల్ల బాబురావు, జి.యాదగిరి తదితరులు

విభజన రాజకీయాల వల్ల వరంగల్ మహానగరం అభివృద్ధి బలిగాపోయింది. ఇప్పుడు అయినా మేల్కొని ఈ రెండు జిల్లాలను ఒకటిగా చేసి, వరంగల్‌ను హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయ అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలు కోరుతున్నారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం




నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది

గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు.




థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది.

# నివాస్ న్యూస్

# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు.